# బూదగవిలో నేటి నుండి అభయాంజినేయస్వామి బ్రహ్మోత్సవాలు

**-6న సీతారాముల కళ్యాణోత్సవం, 7న నూతన మహా రథోత్సవం**

**ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**


అభయాంజినేయస్వామి మూలవిరాట్


నూతన రథం నిర్మాణానికి రూ.70 లక్షలు విరాళం అందించిన దాత వి.ఎస్.హనుమంతరాయుడు

మండల పరిధి లోని బూదగవి గ్రామంలో వెలసిన అభయాంజినేయ స్వామివారి బ్రహోత్సవాలు ఈనెల 3వ తేదీ స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ షష్టి గురువారం నుండి ప్రారంభమై ఈనెల 8వ తేదీ ఏకాదశి మంగళ వారం వరకు జరుగనున్నాయి. గ్రామస్థులు తెలిపిన మేరకు 3న శుద్ధ షష్టి గురువారం ఉదయం గంగపూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, గణపతిపూజ, కళశస్థాపన, స్వామివారికి పంచామృతాభిషేకం, బలిహరణ, మంగళహారతి, సాయంత్రం మృత్యు గ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, దీక్షా, రక్షగ్న, వాస్తు హోమాలు, బలిహరణ, అష్టావధాన సేన కార్యక్రమాలు అర్చకులు కె.ఎల్.కాంతారావుస్వామి ఆధ్వర్యంలో జరుగను న్నాయి. 4న సప్తమి శుక్రవారం, స్వామివారికి మాన్యుసూక్త పురస్సర మధు అభిషేకం, గణపతి, నవగ్రహ, మూలమంత్ర హోమాలు జరుగనున్నాయి. 5న అష్టమి శనివారం మహాన్యాస హోమం, ఏకాదశ వార రుద్రహోమం, దీక్షా హోమం, స్వామివారికి సహస్రనామార్చన అష్టావదాన సేవ కొనసా గనుంది. 6న నవమి ఆదివారం సీతారామ లక్ష్మణ సమేత అభయాంజనేయ స్వామి హోమం అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమాలు జరుగనున్నాయి. 7న దశమి సోమవారం ఉదయం మడుగు తేడు, సాయంత్రం మహా రథోత్సవం జరుగనుంది. 8న ఏకాదశి మంగళవా రం అభయాంజినేయస్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు అనంతరం లంకా దహన కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అభయాంజి నేయస్వామి వారికి నూతన రథం తయారీకు గ్రామానికి చెందిన దాత, క్లాస్-1 కాంట్రాక్టర్ వి.ఎస్.హనుమంతరాయుడు 70 లక్షల రూపాయలు విరాళం అందించగా గ్రామస్థులు దాదాపు కోటి రూపాయలు వ్యయం చేసి నూతన రథాన్ని తయారు చేయించడంతో ఈసారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

# 20 మందికి రూ.18.44 లక్షలు సీఎంఆర్ఎఫ్ సాయం

**-చెక్కులను పంపిణీ చేసిన టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు**


పయ్యావుల శ్రీనివాసులుతో సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులు అందుకున్న వారు

**ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 20 మందికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు బుధవారం 18,44,357 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్‌నగర్‌లోని నివాసంలో ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం కష్టాల్లో ఉన్నవారికి, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మెరుగైన చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందించి ఆదుకొంటోందన్నారు. ఈ సందర్బంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు పయ్యావుల శ్రీనివాసులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రూపానాయక్ తండాలో విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**-ఇంటి గోడలకు క్యూరింగ్ చేస్తుండగా విద్యుత్ షాక్**


విద్యుదాఘాతంతో మృతి చెందిన యువకుడు రూప్లానాయక్


మృతుడు రూప్లానాయక్ (ఫైల్‌ఫోటో)

**ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా (వెంకటాంపల్లి పెద్ద తండా) గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో గ్రామానికి చెందిన రమావత్ రూప్లానాయక్ (25) అనే యువకుడు మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే...గ్రామంలోని నిర్మాణంలోవున్న తమ సొంత ఇంటి గోడలకు నీటితో క్యూరింగ్ చేస్తున్న సమయంలో ఇంటిపై నుండి వెళ్లిన ప్రధాన విద్యుత్ తీగల నుండి విద్యుత్ ప్రసరణ జరిగి రూప్లానాయక్ షాక్‌కు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు స్థానికుల సాయంతో అతన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందాడని నిర్ధారించాడు. మృతుడు అవివాహితుడు కాగా ఇంజనీరింగ్ డిప్లొమో చేసి గ్రామంలోని ఇంటివద్దే చిన్నపాటి దుకాణం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నాడు. మృతుడికి తల్లిదండ్రులు కమలమ్మబాయి, క్రిష్ణానాయక్ అలియాస్ ఊదానాయక్‌లతోపాటు నలుగురు వివాహితులైన సోదరీమణులు ఉన్నారు. మృతుడు రమావత్ రూప్లానాయక్ జనసేన పార్టీ అభిమాని అని తెలిసింది.

# కళాశాల అభివృద్ధికి ఆయన కృషి మరువలేము,..!

**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,**

**మడకశిర టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

గురుకుల జూనియర్ కళాశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని మరువలేమని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు, బుధవారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ పదవి విరమణ సన్మాన సభను నిర్వహించారు, ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, హాజరై ఆయన కళాశాల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు, అనంతరం గురుకుల కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు, అదేవిధంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు అధికారులు ప్రిన్సిపల్ మురళీధర్ ను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ వర్గాల సమస్యలు పరిష్కరించండి - ఫ్యాప్టో డిమాండ్

**పుట్టపర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

ఉద్యోగ ఉపాధ్యాయులు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫ్యాప్టో డిమాండ్ చేసింది. బుధవారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ గౌస్ లాజామ్ మాట్లాడుతూ పి ఆర్ సి కమిషన్ నియామకం, మధ్యంతరభృతి ప్రకటన, సిపిఎస్ జిపిఎస్ రద్దు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపు, దీర్ఘకాలిక బకాయిల చెల్లింపులు, కారుణ్య నియామకాలు, ఆంగ్లంతో పాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని ప్రవేశపెట్టుట తదితర ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల సాధన కోసం ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. 11వ పి.ఆర్.సి గడువు ముగిసి 21 నెలలు అయ్యిందని, నూతన ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు గడచినా ఆ ఊసే లేదన్నారు. 12వ వేతన సవరణ సంఘం అమలు గడువు ఆలస్యమైనందున వెంటనే 30 మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2003 డియస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులు, పోలీసులు ఇతర ఉద్యోగులు సుమారు 10వేల మందికి పాతపెన్షన్ విధానం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి పాతపెన్షన్ విధానం అమలుచేయాలని డిమాండ్‌చేశారు. పెరిగిన ధరలకను గుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం డిఏ మంజూరు చేస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వంకూడా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు డిఎ ప్రకటించా ల్సి ఉన్నదని, కానీ అలా కాక 03 డిఎలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్నాయని తక్షణం పెండింగ్ డిఏ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ యాజమాన్యంలో కారుణ్య నియామకాలు స్థానిక సంస్థలలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలనీ, కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగ్ లు ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వ, పంచాయితీ రాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు సంబంధించి 72,73,74 జి.ఓలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంగ్ల మాధ్యమంతోపాటు తెలుగుమాధ్యమాన్నికూడా సమాంతరంగా కొనసాగించా లని, మాతృభాషలో బోధనకు అవకాసం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కోశాధికారి భాస్కర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ షమీవుల్లా, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ హరి ప్రసాద్ రెడ్డి, సుధాకర్, ఎస్టీయూ నుండి చంద్రశేఖర్, యుటిఎఫ్ నుండి రామకృష్ణ, ఎస్ఎస్ ఎ నుండి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆటిజం అవగాహన దినోత్సవం

**వ్యాధి నిరోధక టీకాలు, వడదెబ్బపై సచివాలయంలో అవగాహన**

**సత్య సాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 2 ప్రభాతవార్త**


వ్యాధి నిరోధక టీకాలు వడదెబ్బపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

ఆటిజం అవగాహన దినోత్సవంను పురస్కరించుకుని యనుములపల్లి గ్రామ సచివాలయంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటిజం, వ్యాధి నిరోధక టీకాలు, వడదెబ్బ నివారణపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆటిజం అనేది చిన్నతనంలోనే ప్రారంభమయ్యే నాడీ సంబంధిత రుగ్మత (న్యూరోలాజికల్ డిజార్డర్) అని చెప్పారు. ఇది పిల్లల మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని, కొంతమంది ఆటిజం వ్యాధిగ్రస్తులను మందబుద్ధి అన్న అభిప్రాయం కలిగి ఉంటారని, అయితే ఇది పూర్తిగా అవాస్తవమని తెలిపారు. ఆటిజం గల పిల్లలు ప్రత్యేక శిక్షణ ద్వారా సామాజిక జీవితంలో ముందుకు రావచ్చని వివరించారు. గర్భవతులు మరియు చిన్న పిల్లల ఆరోగ్యాన్ని కాపాడే వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. గర్భిణులు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనీ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు అన్నారు.సకాలంలో టీకాలు వేయించుకోవడం ద్వారా అనేక ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చు అన్నారు.పుట్టిన గంటలోపే తల్లి పాలివ్వడం శిశువు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు.వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయట తిరగడం తగ్గించుకోవాలి, కాటన్ దుస్తులు ధరించాలి, ప్రయాణాల్లో నీరు, గొడుగు, చెప్పులు తప్పనిసరిగా తీసుకెళ్లాలి,తరచూ ఓ ఆర్ ఎస్ ద్రావణం లేదా నీళ్ల తాగాలి,అస్వస్థతకు గురైతే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలనీ సూచించారు.ప్రతి ఒక్కరు డ్రైడే ఫ్రైడే పాటిస్తూ, దోమల పెరుగుదల నివారించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త పరిమళ, ఆశా కార్యకర్తలు ముత్యాలమ్మ, శంకరమ్మ, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 4న అమరాపురమునకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ రాక

**అమరాపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో అయ్యప్ప స్వామి దేవస్థానం నందు ఈనెల 4వ తేదీ శుక్రవారం స్వాతి హోమ్ అప్లయన్స్ మరియు మొబైల్స్ మెగా షోరూం ప్రారంభోత్సవానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు అన్నపూర్ణమ్మ చంద్రప్పలు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి అమరాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కెంకెర వద్ద పగిలిన శ్రీరామి రెడ్డి త్రాగునీటి పైప్ లైన్

**అమరాపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త**


వృధా అవుతున్న నీటి దృశ్యం

మండల పరిధిలో కెంకెర గ్రామం వద్ద శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పైప్ లైన్ పగలి నీరు వృధా అవుతున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ప్రస్తుతం నీరు మెయిన్ పైప్ లైన్ ద్వారా భారీ స్థాయిలో వస్తుండడంతో నీరు ఎగిసి పడుతున్నది. అదేవిధంగా హనుమంతనపల్లి గ్రామ సమీపంలో మడకశిర మెయిన్ రోడ్డు ప్రక్కలోని ఏడాది నుండి శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పైప్ లైన్ పగలడంతో నీరు వృథా గా వంకల్లో పారుతున్న కూడా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నారు. ఇక్కడే మహిళలు బట్టలు కూడా ఉతుకుతారు. కలుషితమైన నీరు త్రాగునీటి పైప్ లైన్ ద్వారా వివిధ ప్రాంతాలకు వెళుతున్న కూడా అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. తక్షణం సంబంధిత అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి త్రాగునీటి వృధాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భూగర్భ జలమట్టం అట్టడికి పోయి త్రాగునీరు అందడమే గగనమైన పరిస్థితిలో ఉన్న నీరు వృధా అవుతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం దారుణం.

# దరఖాస్తుల ఆహ్వానం

**అగళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

కెజిఎ గుప్తా జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి సైన్స్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రఘురామ్ తెలిపారు. బైపిసి, ఎంపిసి, ఎంఈసి కోర్సులను ప్రారంభిస్తామని అందుకు ఏప్రిల్ 7 నుంచి అడ్మిషన్లు చేసుకుంటామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ రఘురామ్ సూచించారు.

# ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు విక్రయిస్తున్న దుకాణాలపై మున్సిపల్ సిబ్బంది దాడులు


పట్టణంలో ప్లాస్టిక్‌కవర్లు గ్లాసులు అమ్ముతున్న దుకాణాలపై దాడులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్

**పెనుకొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

పట్టణంలో ప్లాస్టిక్ గ్లాసులు కవర్లు విక్రయిస్తున్న దుకాణాలపై మున్సిపల్ సిబ్బంది దాడుల్లో నిర్వహించి పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వస్తువులు స్వాధీనపరుచుకున్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది దాడులలో పాల్గొని 122 కేజీల కవర్లు గ్లాసులు స్వాధీన పరచుకొన్నారు దుకాణదారులకు 21000 రూపాయలు జరిమానా విధించారు. భవిష్యత్తులో దుకాణాలలో ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తే మరింత కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.

# గోరంట్లలో మేట్లతో మీటింగ్

**- హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న**

**గోరంట్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**


మేట్లతో సమావేశం ఏర్పాటు చేసిన దృశ్యం

గోరంట్లలోని మాధవరాయుని గుడిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన మేట్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గోరంట్ల, కమ్మలవాండ్లపల్లి, బూదిలి, కొండాపురం గ్రామ పంచాయతీలకు సంబంధించిన మేట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ మేట్లు సంఘటితం కావాలని, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం మేట్లకు రోజుకు ఒక కూలి మీద 10 రూపాయలు పారితోషికం, గుర్తింపుకార్డులు, కొలతల టేపు, మస్టర్లు, పెన్నులు, పెన్సిళ్ల మేట్లకు ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు ఎంపిడిఒకు నిరసన ద్వారా వినతి పత్రం ఇచ్చి అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని సమావేశం తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేట్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, జిల్లా కమిటీ సభ్యులు కంబాలప్ప రవి, తదితరులు పాల్గొన్నారు.

# హైవేలో రోడ్డు ప్రమాదం వడిగేపల్లి వాసి మృతి

**గోరంట్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

మండలంలోని ఒడిగేపల్లి గ్రామానికి చెందిన పెద్దన్న కుమారుడు గోపాల్ (28) బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు గోరంట్ల సిఐ బోయ శేఖర్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గోపాల్ మండలంలోని పాలసముద్రం క్రాస్‌లో తన వ్యక్తిగత పనులు ముగించుకొని స్వగ్రామానికి వెళుతున్న సమయంలో జాతీయ రహదారి 44 కె హోటల్ సమీపంలో హర్యానా రాష్ట్రానికి చెందిన కంటైనర్ లారీ ఆగి వున్న నేపథ్యంలో వెనుక వైపు నుండి ద్విచక్రవాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# బేతాపల్లిలో ఘనంగా ఊరి దేవర


అమ్మవారిని అలంకరించిన దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

మండలంలోని బేతాపల్లిలో ఆనవాయితీగా వస్తున్న గ్రామ దేవరను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఇన్‌చార్జ్ ఈశ్వర్‌తో పాటు పెద్దఎత్తున టిడిపి నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విందులో పాల్గొన్నారు. అదేవిధంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, ఎంపిపి విశాలాక్షి, పార్టీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ హుస్సేన్‌పీరా, తదితర వైసిపి నేతలు హాజరయ్యారు. వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. దీంతో గ్రామం సందడిగా మారింది. దేవర సందర్భంగా దాదాపు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది.

# 4న గుత్తి మండలమీట్

**గుత్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** గుత్తి మండల పరిషత్ సర్వసభ సమావేశం ఈ నెల 4వతేదీ శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, ఎంపిపి విశాలాక్షి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని వారు కోరారు.

# ఆర్టీసీ డిపో ముందు సిపిఐ ధర్నా

**గుంతకల్లు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ప్రయాణీకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ఆర్టీసి డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, మండల కార్యదర్శి రాముడాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ మాట్లాడుతూ బస్టాండులో కనీస సౌకర్యాలైన కుర్చీలు, ఫ్యాన్లు, బాత్రూములు, తాగునీరు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పలుమార్లు డిఎం దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదన్నారు. గుంతకల్లు డిపోకు సంబంధించి 45 బస్సులకు గాను రాజకీయనాయకులు, అధికారులు కలిసి వాటిని కుదించడంతో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు తిప్పలు తప్పడం లేదన్నారు. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం దాతలు ఇచ్చిన స్థలాలను బస్టాండ్‌లోని స్థలాలను అధికారులు ఇష్టానుసారంగా అద్దెకివ్వడం జరుగుతోందని ఆరోపించారు. అధికారుల వైఫల్యాలతోనే ఆర్టీసి లాభాల్లో నడవడం లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేంద్ర, పుల్లయ్య, శివ, ఉమర్‌బాష, నూర్‌అహ్మద్, రమేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

# ధర్మవరం ప్రధాన కూడలిలో హైమాక్స్ వెలుగులు...!

**గత ఐదేళ్ల పాలనలో అంధకారమే: టిడిపి నాయకులు**

**ధర్మవరం,ఏప్రిల్ 2(ప్రభాతవార్త)**


లక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్లో హైమాక్స్ లైట్లు అమర్చుతున్న మున్సిపల్ సిబ్బంది

ధర్మవరంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ పురం సర్కిల్లో బుధవారం మున్సిపల్ సిబ్బంది హైమాక్స్ లైట్లు అమర్చారు. హైమాక్స్ లైట్లు మరమత్తులు కావడంతో గత వైసీపీ ఐదేళ్ల పాలనలో అంధకారంగా ఉండేది. హైమాక్స్ లైట్లు మరమత్తులు చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు కూడా కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అయినా అధికారులు పట్టిం చుకోలేదు.చివరికి టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్నాయుడు మున్సిపల్ కమిషనర్కు సమస్యను ఆయనకు తెలియజేసి హైమాక్స్ లైట్లు వేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో లక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్లో వెలుగులు వచ్చాయి.

# ప్రజలు మనల్ని నమ్మి ఓట్లు వేశారు... వారి సమస్యలపై దృష్టి పెట్టండి...!

**పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది- పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త)**

ప్రజలు మా కంటే ఎక్కువగా స్థానిక నాయకులైన మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారని.. వారి సమస్యలు తీర్చే బాధ్యత కూడా మనపై ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ తో పాటు హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప పాల్గొన్నారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిందని... ఇక నుంచి మనం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికంటే అధికారంలో ఉన్నప్పుడే మనపై బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు మీపై నమ్మకంతో ఓట్లు వేశారని... ఏదైనా సమస్య వస్తే పరిష్కరిస్తారనే నమ్మకం వారికి ఉంటుందని... ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పార్టీలో పదవులు ఇతర పనులు జరగడం లేదన్న ఆవేదన కొంతమందికి ఉందన్నారు. అయితే అధికార పార్టీలో ఉన్నప్పుడు మనకు కొన్ని పరిమితులు ఉంటాయని కార్యకర్తలు వాటిని అర్థం చేసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ఎక్కువమందికి పదవులు వస్తే... అది ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇకనుంచి ప్రతి ఒక్కరు తమ వార్డు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. వారి సమస్యలను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం చేశారు.

**12మందికి రూ.7.68 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్...!**

ధర్మవరం నియోజకవర్గంలో వివిధ కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 12మందికి 7లక్షల 68వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించగా.. వారు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిగబ్బ మండలంలో ముగ్గరికి, ధర్మవరం పట్టణంలోని 5మందికి, ధర్మవరం మండలంలోని నలుగురికి ఈ సాయం అందింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆరోగ్యం విషయంలో ఖర్చులు చూడటం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద సాయం అడిగిన వెంటనే స్పందిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వం ఇది అని శ్రీరామ్ అన్నారు.

# మెట్టు విశ్వనాథరెడ్డి కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**బొమ్మనహాల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

బొమ్మనహాల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆర్ రామాంజనేయులు వైయస్సార్సీపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంలో బొమ్మానహాళ్ మండలం నాయకులు, జడ్పిటిసి,ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు సభ్యులు, మండల వివిధ అనుబంధ విభగాల, అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో ముందు ఎర్ర బ్యాడ్జీలతో ఎన్ఎంయూఏ నిరసన

**-అక్రమ సస్పెన్షన్లు, రిమూవల్స్ ఆపాలని డిమాండ్**


ఉరవకొండ ఆర్టీసీ డిపో ముందు తెల్లవారుజామున ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఎన్ఎంయూఏ నాయకులు

**ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఆర్టీసీ ఉరవకొండ డిపో ముందు బుధవారం తెల్లవారుజామున ఎన్ఎంయూఏ నాయకులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 1/2019 సర్క్యూలర్ అమలు చేయాలన్న పిలుపు మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.నారాయణస్వామి, సి.ఓబులేసు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా ఆగిపోయిన పదోన్నతులు వెంటనే కల్పించాలని, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలని, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తీ జీతం చెల్లించాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనాలని, 114 జీవోలో పొందిన పరిచిన మేకు నైట్ అవుట్ అలవెన్స్‌ను 150 నుంచి 400 వరకు చెల్లించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థాపరంగా వేతనాలు చెల్లించాలని, ఏపీఎస్ ఆర్టీసీలో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలని, తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలని, డిప్లేషన్లను కొనసాగించి, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈవోఎల్‌లో మంజూరు చేయాలని, పారదర్శకమైన ట్రాన్స్‌ఫర్ పాలసీను అమలు చేయాలని, ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, విశ్రాంత ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమంచాలని కోరారు.

## చోరీ కేసు ఛేదింపు.. నింధితునుంచి 2 తులాల బంగారం, రూ.9.70లక్షల నగదు స్వాధీనం

### - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ శివనారాయణస్వామి



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ శివనారాయణస్వామి



చోరీకి గురైన బంగారం, నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

కదిరి, మార్చి 2 ప్రభాతవార్త

చోరీకి గురైన 2 తులాల బంగారం, రూ.9.70లక్షలు నగదు స్వాధీనం చేసుకుని నింధితున్ని అరెస్టు చేసినట్లు డిఎస్పీ శివనా రాయణస్వామి పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డిలు తెలిపారు. బుధవారం స్తానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్పీ శివనారాయణస్వామి తెలిపిన మేరకు.. గత నెల 17వ తేది రాత్రి సుమారు 10 గంటల సమయంలో స్థానిక రాయలసీమ సర్కిల్ వద్ద బాబారెడిమెట్ బట్టల షాపు నిర్వహించే వ్యాపారి నివాసంలో అతని కుటుంబ సభ్యులు రం జాన్ పండుగ సందర్భంగా షాపింగ్ వెళ్లిన విషయం తెలుసు కుని గుర్తు తెలియని దొంగలు ఇంటిపై నుంచి వచ్చి వెనుకవైపు తలుపులను పగలగొట్టి ఇంటిలోకి చొరబడ్డారన్నారు. బీరువాలో ఉన్న రూ. 9.70 లక్షల నగదు, 2 తులాల బంగారు సొత్తుమను చోరీ చేసినట్లు వ్యాపారి బాబా ఫక్ర ద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టార న్నారు. సిఐ డివి నారాయణరెడ్డి, ఎస్ఐ బాబ్‌జాన్, సిబ్బంది జాకీర్ హుస్సేన్, శివశంకర్‌రెడ్డి సహాయంతో స్తానిక అలంఖాన్ మసీదు వీధిలో నివాసం ఉండే షేక్ షబ్బీర్ అనే యువకుడు చోరీ చేసినట్లు అనుమానించగా, షబ్బీర్ అప్పటికే పరారీలో అయ్యాడని డిఎస్పీ తెలిపారు. పరారైన ముద్దాయి కోసం డిఎస్పీ రెండు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఈ దినం (బుధవారం) కదిరి రూరల్ మండలంలోని సున్నపు గుట్ట సమీపంలోని కొత్త బైపాస్ వద్ద అదుపులోకి తీసుకుని అతని నుంచి నగదు, బంగారం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. చోరీ కేసును త్వరితగతిన ఛేదించి అరెస్టు చేసిన సిబ్బందికి డిఎస్పి అభినందించి రివార్డును అందజేశారు.

## సోము వీర్రాజుకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



సోము వీర్రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ)గా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా సోమువీర్రాజును బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, చిరంజీవిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తే చర్యలు



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ శివగంగాధర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తే చర్యలు తప్పవని తాడిపత్రిరూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. బుధవారం ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటో డ్రైవర్లు లైసెన్స్ కలిగి వుండాలన్నారు. ఆటోలో డ్రైవర్ పక్కన ప్రయాణీకులను కూర్చోబెట్టరాదన్నారు. ఆటోలను అతి వేగంగా అజాగ్రత్తగా నడపరాదన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

## వైస్‌ఎంపిపిని పరామర్శించిన వైకాపా నాయకులు



వైస్‌ఎంపిపిని పరామర్శిస్తున్న మండల కన్వీనర్ సంజీవరాయుడు

యాడికి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

యాడికి మండల వైస్‌ఎంపిపి చెన్నప్ప గత వారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం విదితమే. దీంతో మండల వైకాపా కన్వీనర్ సంజీవరాయుడు వైస్‌ఎంపిపి చెన్నప్ప ఆరోగ్య స్థితిగతులపై సమాచారం అందుకుని అతన్ని పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. వైస్‌ఎంపిపిని పరామర్శించిన వారిలో మండల కన్వీనర్‌తో పాటు వైకాపా నాయకుడు జయుడు, హరీష్‌రెడ్డి, తదితరులు వున్నారు.

## జాతీయ అంధత్వ నివారణ వారోత్సవాలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

యాడికి మండల వ్యాప్తంగా ఈ నెల 1 నుండి 7 వరకు జరుగుతున్న అంధత్వ నివారణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం తాడిపత్రి డివిజన్ ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి మధుసూదనరాజు మండలంలోని పిన్నేపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్లకోమా, శుక్లాలు, దృష్టిలోపం నుండి కళ్లను కాపాడుకోవడం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ల కోసం పలువురు వృద్ధులను ఎంపిక చేశారు. ఎంపికైన వారికి అనంతపురంలోని శారదానగర్‌లో ఉచిత కంటి ఆపరేషన్లు ప్రతి నెలా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాడికి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పరమేశ్వర్, 104 అనీల్, హెచ్‌ఎస్ ఏఆర్‌పి గౌడ్, వైద్యసిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. గోవిందమ్మ, ఉపాధ్యాయురాలు బి.భాగ్యలక్ష్మి, అగ్రికల్చర్ అసిస్టెంట్ షేక్‌రేష్మా, తదితరులు పాల్గొన్నారు.

## హత్యయత్నం కేసులో నింధితుడు అరెస్టు



హత్యయత్నం కేసులో అరెస్టు అయిన దాదాపీర్

కదిరి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

హత్య యత్నం కేసులో నింధితుడు దాదా పీర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం సిఐ తెలిపిన వివరాల మేరకు కదిరి పట్టణంలోని వలి సాబ్ రోడ్డులో నివాసం ఉండే దాదాపీర్ అలియాజ్ దాదు, వాణి స్ట్రీట్‌లో నివాసం ఉండే షేక్ సమీవుల్లా, వీరిద్దరికి పాతగొడవలు మనస్సులో పెట్టుకుని మంగళవారం రాత్రి 2 గంటల సమయంలో సమీవుల్లాపై కత్తితో తలకు, బుజాలకు డొక్కలో దాడి చేశాడు. ఈ విషయంలో తనను హత్య యత్నం చేయడానికి ప్రయత్నించాడని షేక్ సమీవుల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాదాపీర్‌పై కేసు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చడంతో 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

## ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంప్



స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం ఏప్రిల్ 2 ప్రభాతవార్తఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపను నిర్వహించారు ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు సుంకర రమేష్ ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ కురుగుంట ఎంపియు పిహెచ్‌ఎం వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని తొలత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ "సమాజ నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకమైనదని ప్రపంచ దేశాల్లో అత్యధిక యువత శాతం గల దేశం భారత దేశం అని కేంద్ర , రాష్ట్ర ప్రభు త్వాలు నేషనల్ సర్వీస్ స్కీం ద్వారా విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొంది ంచడానికి కృషి చేస్తున్నారని, విద్యార్థి దశలోనే నాయకత్వం లక్షణాలు , సేవాభావాన్ని కలిగి ఉండాలని ఇలాంటి ప్రత్యేక శిబిరాల ద్వారా మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సమస్యలపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వారికి తెలియజే యడం వాటివల్ల చేకూర్చే లబ్ధిని తెలియపరచడం. గ్రామీణలో అక్షరాస్యత ,ఆర్థిక అక్షరాస్యత, బాల్యవివాహాలు, రక్తదానం ,పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య రుగ్మతల గురించి వారికి తెలియజేసి వికసిత్ భారత్ నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం



పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

గార్లదిన్నె ఏప్రిల్ 02ప్రభాతవార్త :

గార్లదిన్నె మండల కేంద్రంలోని బుధవారం కేశావపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జి. ఐసయ్య ఉపాధ్యాయ పదవి విరమణ చేసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జె.అ నిత ఆధ్వ ర్యంలో పదవి విరమణ చేసినటువంటి ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ గ్రామంలో జి.ఐసయ్య ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల నందు అనేక సంవత్సరాలు గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయునిని మండల విద్యాధి. కారి వెంకటరమణ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించి బహు మతిని అందజేశారు.. గ్రామస్తులు ఉపాధ్యాయుని సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్, విద్యాశాఖ కమిటీ చైర్మన్ లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి



తిరుమల వెంటేశ్వ రస్వామిని దర్శించు కున్న రామ లింగారెడ్డి

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

తిరుమలలో కలియుగ ప్రత్య క్షదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని బుదవా రం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీడీపి కార్యనిర్వాహక కార్యదర్శి కాట ప్పగారి రామలింగారెడ్డి కుటుంబ సభ్యలతో కలసి స్వామివారిని దర్శించుకున్నా రు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షలు కురిసి సాగునీరు రైతులకు పుష్కలంగా ఉండి పంటలు బాగాపండాలని ప్రజలందరికి ఆయుఆరోగ్యాలు కలగాలని శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం జరిగిం దన్నారు.

## జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్‌గా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ బాధ్యతల స్వీకరణ



జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన జెసికి శుభా కాంక్షలు తెలియజేస్తున్న సెక్రెటరీ రమ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్‌గా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ బాధ్యతలను స్వీకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించడానికి జిల్లాల జాయింట్ కలెక్టర్‌లను పర్సన్‌ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ గా జాయింట్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం సంస్థ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ జాయింట్ కలెక్టర్‌ని గ్రంథాలయం సంస్థ సెక్రెటరీ రమ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## 5న డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

డా.బాబు జగ్జీవన్‌రామ్ 118 జయంతి వేడుకలు ఈ నెల 5న సిఎస్ఐ చర్చి, సాయినగర్ ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులచే పూల మాలాంకరణతో కార్యక్రమము మొదలు పెట్టబడునని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా ఫిర్యాదుల వేదిక

### -ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



ప్రజా పిర్యాదుల వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తలుపుల,ఏప్రిల్02,ప్రభాతవార్త:

మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అధ్యక్షతన బుదవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ప్రజా పి ర్యాదుల వేదిక నిర్వయించారు. ఈ కార్యాక్రమంలో ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించారు. ఎక్కువగా వచ్చి పిర్యాదులలో భూ సమస్యలు వచ్చాయి. వచ్చిన పిర్యాదులను పరిశీలించి, వాటి సమస్యలను పరిష్కరి ంచాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాయకులు. పెత్తందార్లు వారి ఇష్టానుసారంగా వ్యవహరించి భూ కబ్జాలకు పాల్పడ్డార న్నారు. వాటిని వెలికి తీస్తామన్నారు. తమ ప్రభుత్వం నిష్పక్షపాతంగా ప్రజల కోసం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మరుగు దొడ్లను వినియోగంలోకి తెప్పించండి సార్!

### - ఎమ్మెల్యేకి వినతిపత్రం

తలుపుల,ఏప్రిల్02,ప్రభాతవార్త:



ఎమ్మెల్యేకి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అధ్యక్షతన ప్రజా సమస్యల ప్రజా వేదిక నిర్వహించారు. మండల కేంద్రంలో బస్టాండు సమీపంలో ఉన్న మరుగు దొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యేకి సిపిఐ నాయకులు ఈశ్వరయ్య, ఎల్.వి.రమణ, సిద్దయ్య అనుభంద సంస్థ దళితహక్కుల పోరాట సమితి నాయకుడు అంజన్‌బాబు వినతిపత్రం అందచేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 133 గ్రామాల ప్రజలు అను నిత్యం మండలకేంద్రానికి వివిద పనుల మీద వస్తూ ఉంటారు. వారు మరుగుదొడ్లకు పోవాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు పరిస్థితి మరీ ఘోరంగా ఉంది, మీరు తక్షణమే వాటిని వినియోగంలోకి తెచ్చే విదంగా అధికారులను ఆదేశించాలన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మాజీ మంత్రికి ఆహ్వానం



మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న దృశ్యం

అమడగూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అమడగూరులో ఈ నెల 14వతేదిన ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లంరాజు, నరసింహులు బుధవారం మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డిలకు ఆహ్వానపత్రికలు అందచేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాము తప్పక రావడమే కాకుండా మా వంతుగా కార్యక్రమానికి హాజరైన వారికి భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి తేదేపా మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డికి ఆ బాధ్యతను అప్పగించారు. బడుగు బలహీన వర్గాలకు బాటలు వేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేసే వారందరికీ నిరంతరం మావంతు సహాయ సహకారాలు వుంటాయని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డిలు అంబేద్కర్ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్ కాలేనాయక్, అమడగూరు మండల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఉపాధ్యక్షులు గంగాధర్, రామకృష్ణ ఉత్తప్ప, రవిచంద్ర, ఏ.రామాంజులు, ఈశ్వరప్ప, రామప్ప, మంజునాథ్, రమణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ పగడాల ప్రవీణ్ మృతిపై శాంతిర్యాలీ



క్రైస్తవులు శాంతిర్యాలీ చేస్తున్న దృశ్యం

యాడికి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రెవరెండ్ పాస్టర్ పగడాల ప్రవీణ్ అకాల మరణానికి సంతాపంగా యాడికి మండల కేంద్రంలో పాస్టర్స్, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం శాంతిర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత పోలీస్‌స్టేషన్ నుండి బైబిల్ మిషన్ చర్చి వరకు భారీ ఎత్తున ఈ ర్యాలీ కొనసాగింది. క్రైస్తవులంతా ఐక్యత ప్రార్థనలతో ప్రారంభించి సేవకుల ద్వారా సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యాడికి పాస్టర్స్ రెవరెండ్ బి.సోలోమోన్, జాన్ సుధాకర్, రంగారావు, మత్తయ్య, జాన్‌మోసే, పౌలు, సుధాకర్, ఏసన్న, అనిల్ జాషువా, చార్లెస్, బెన్నయ్య, పౌలు, ఫిలిప్పు, ప్రవీణ్‌కుమార్, సుధాకర్, ఈటె ప్రసాద్‌తో పాటు యాడికిలోని క్రైస్తవులు భారీ ఎత్తున శాంతి ర్యాలీలో పాల్గొని ఘన నివాళులు అర్పించి తమ సంఘీభావాన్ని తెలియచేశారు.

## విద్యుత్ మోటర్, స్టార్టర్ చోరీ

పుట్లూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన రైతు ఎస్.సూర్యనారాయణరెడ్డికి చెందిన సింగిల్‌ఫేస్ మోటర్‌తో పాటు ఇదే గ్రామానికి చెందిన మరో రైతు జయరామిరెడ్డికి చెందిన స్టార్టర్, 10 మీటర్ల కేబుల్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు.

స్టార్టర్ చోరీ అయిన దృశ్యం

## త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టండి

### - విద్యుత్, రెవెన్యూ సమస్యలే అధికం
### - ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకండి
### - ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



గ్రీవెన్స్‌లో ఆర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

గ్రామాల్లో ఎక్కడా త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటిఐ ఆవరణంలో బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పుట్టపర్తి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరయ్యారు. ఓడిసి, నల్లమాడ, అమడగూరు ప్రజలు పలు సమస్యలపై 335 ఆర్జీలు ఎమ్మెల్యే పల్లె సింధూరకు సమర్పించుకున్నారు. అత్యధికంగా విద్యుత్ సమస్యలు లోఓల్టేజి, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు, విద్యుత్ లైన్‌ల మార్పు, కొత్త ఫోల్‌ల ఏర్పాటు చేయాలని విన్నవించారు. అదే విధంగా రెవన్యూ సమస్యలు చుక్కల భూములు, అన్‌లైన్‌లో ఇతరుల పేర్లు నమోదు, రీసర్వే సమస్యలు, రహదారి సమస్యలపై ఫిర్యాదు చేశారు. వీటితో పాటు మండల కేంద్రంలో బాబాసాహెబ్‌పల్లికి వెళ్లే దారిలో రోడ్డు నిర్మాణం కొరకు అక్రమణలు తొలగించాలని, హౌసింగ్, సీసి రోడ్లు నిర్మాణం, త్రాగునీరు, డ్రైనేజి నిర్మాణం కోసం ప్రజలు ఆర్జీలు సమర్పించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సింధూరరెడ్డి మాట్లాడుతూ...ప్రజల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వాటికి సరైన పరిష్కారం చూపాలన్నారు. ఎక్కడ సమస్య ఉందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజా గ్రీవెన్స్‌లో విద్యుత్, రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. వచ్చే గ్రీవెన్స్‌లో అవే సమస్యలు తిరిగి రాకుండా చూడలన్నారు. వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా అధికారులు, ప్రజాప్రజనిధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయితీల్లో ప్రధానంగా త్రాగునీటి పరిష్కారంపై దృష్టిపెట్టాలన్నారు. విద్యుత్ అధికారుల తీరు మార్చుకోవాలని ప్రతి పనికి ప్రజలనుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని పద్దతి మార్చుకోవాలని అసహనం వ్యక్తం చేశారు. అంతే కాకుండా అన్ని శాఖల అధికారులు ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలని సూచించారు. తిరిగి అవే సమస్యలు రిపీట్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలో నల్లగుట్లపల్లి విద్యుత్‌లైన్ మసీదు, నివాసగృహాలపై వెళ్లిందని విద్యుత్ వేరేచోటుకు మార్చాలనిఆర్సీపి నాయకుడు మున్నా ఎమ్మెల్యేను కోరారు. విద్యుత్ లైన్ మరోచోటుకు మార్చేల చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. నల్లమాడ మండలం చౌటకుంటపల్లిలో వ్యవసాయ సరీ ్వసుకు సంబంధించి 2 ఏళ్ల క్రితం రూ 75వేలు విద్యుత్ అధికారులు తీసుకుని సొంతానికి ఆ డబ్బులు వాడుకుని ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఒ రైతు ఎమ్మెలేకు ఫిర్యాదు చేశాడు. అధికారిపై చర్యలు తీసుకుని రైతుకు తక్షణం ట్రాన్స్‌ఫార్మర్ అందించాలని ఆదేశించారు. బఫర్ అధికంగా ఉండడంతో ప్రజలకు సక్రమంగా బియ్యం అందిచలేకున్నామని బఫర్ స్టాక్ రికవరీ చేసి ఇవ్వాలని రేషన్ డీలర్లు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్, పోలీసు అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు అనంతాచారి, రామనాథరెడ్డి, ఎంపీడిఓ రాబర్ట్ విల్సన్‌తో పాటు ఇతర శాఖల అధికారులు, మండల కన్వీనర్లు జయచంద్ర, గోపాల్‌రెడ్డి, మైలే శంకర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, నాయకులు జాకీర్ అహ్మద్, జెరిపిటి అంజినప్ప, తుమ్మల మహబూబ్‌బాష, నిజాం, బూదిలి ఓబుళరెడ్డి, అంజిన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, పీట్లు సుధాకర్, ఇడగుట్ట ఆంజనేయులు, జౌళి బాబా, బాలక్రిష్ణారెడ్డి, ఇర్షాద్, డీలర్ గంగాద్రి, షమూన్, లక్ష్మినారాయణరెడ్డి, శివారెడ్డితో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మండలంలోని చౌడేపల్లి, డబురువారిపల్లిలో పలు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు పరామర్శించారు. బుధవారం మండల పర్యటనలో భాగంగా చౌడేపల్లి చౌకధాన్యపు డీలర్ నిమ్మల ఆంజనేయులు భార్య రత్నమ్మ గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ఆ గ్రామానికి వెళ్లి రత్నమ్మ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంజనేయులు కుటుంబాన్ని ఓదార్చి అధైర్యపడవద్దఅన్నారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే విధంగా డబురువారిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కిష్టమ్మ ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుని వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కొంత మేరకు ఆర్థికసాయం అందించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## కొండకమర్లలో పిహెచ్‌సి ఏర్పాటు చేయాలి

### - ప్రజా గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యేను కోరిన టిడిపి నాయకులు



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ కొండకమర్లలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిని స్థానిక టిడిపి నాయకులు కోరారు. బుధవారం ఐటిఐలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానిక నాయకులు పొగాకు జాకీర్ అహ్మద్, రాజారెడ్డి, ఇడగుట్ట ఆంజనేయులు, బలక్రిష్ణారెడ్డి, అబ్లుహుసేన్, కేశవ, శ్రీనివాసులు, ఇర్షాద్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి ఆర్జీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవల కోసం మండల కేంద్రానికి రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారని, కొండకమర్లలో పిహెచ్‌సి ఏర్పాటు చేస్తే సమీప ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్య సేవలు పొందేందుకు ఇక్కడ అనువుగా ఉంటుందని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథలు వైద్యాధికారులతో మాట్లాడి పిహెచ్‌సి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

